ఆంధ్రజ్యోతి

andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.8 ; కనిష్ఠం 10.5



ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
శనివారం 27 జనవరి 2024


ఆరు గ్యారెంటీల స్కీంపై వివరిస్తున్న డీఆర్డీఏ శకటం

రాజ్యాంగ స్ఫూర్తితో..
అభివృద్ధికి కృషి


● వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

- నూతన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తోంది
- ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హుల ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ పూర్తి
- సర్కారు సూచనల మేరకు పేదలకు విద్య, వైద్యం పథకాల అమలు
- 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్
- జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణ
- ఆకట్టుకున్న ఆయా శాఖల శకటాలు.. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు
- ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం


● జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్‌వో, అధికారులు

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 26: రాజ్యాంగ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి యంత్రాంగం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన కలెక్టర్ ముందుగా గాంధీజీ, డా. బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు ప్లాటూన్లు కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ గౌస్‌ఆలాంకు గౌరవ వందనం సమర్పించి కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఫలాలను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలోనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన ద్వారా అర్హుల ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం పథకాలను అందించేలా జిల్లా యంత్రాంగం ప్రభుత్వం సూచనల మేరకు పని చేస్తోందన్నారు.

త్యాగధనుల ఫలితంగానే..

మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, సర్దార్ వల్లభ బాయ్ పటేల్ లాంటి ఎందరో త్యాగధనుల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రాన్ని సంపాదించుకున్నామన్నారు. 1950 జనవరి 26న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నాయకత్వంలో రాజ్యాంగాన్ని రచించుకుని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం అవతరించి 74ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా దేశం కోసం ప్రాణాలను, జీవితాలను త్యాగం చేసిన వారికి జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన రోజే ప్రభుత్వ ప్రజాపాలనపై విస్పష్టంగా ప్రకటించారని, దానికి తగినట్లుగానే పౌర సమాజపు ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని జిల్లాలో పరిపాలన సాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం

నూతన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే ప్రజాపాలనలో అభయహస్తం ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టి ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంతో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని డిసెంబరు 9, 2023న ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని జిల్లాలోని 72 పల్లె వెలుగు, 30 ఎక్స్‌ప్రెస్ బస్సులలో అమలు చేయడం జరుగుతోందని, ప్రతీరోజు సుమారు 23వేల మంది మహిళలు ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారన్నారు. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు జిల్లాలో సుమారు 11 లక్షల 54వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడం జరిగిందని సూచించారు. అలాగే పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఏ వ్యక్తి ప్రాణాలు పోకుండా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచి అమలు పర్చడం జరుగుతోందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో 1,672 రోగాలకు వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.

దశల వారీగా 'ఆరు గ్యారెంటీలు'

రానున్న రోజుల్లో అభయహస్తం గ్యారంటీలైన మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు రూ.2500 ఆర్థికసాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా పథకం ద్వారా ప్రతీ సంవత్సరానికి రైతులకు, అర్హులైన కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే అర్హులైన వ్యవసాయ కూలీలకు యేటా రూ.12వేలు, గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతీ కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు చేయూత

తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం పంపిణీ, చేయూత పథకం ద్వారా వయోవృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, డయాలసిస్, ఎయిడ్స్, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, బీడీ టేకేదారులకు రూ.4 వేల చొప్పున పింఛన్లతో పాటు దివ్యాంగుల పెన్షన్లు రూ.6వేలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. అందుకు అనుగుణంగా జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి 2లక్షల 30వేల దరఖాస్తులను స్వీకరించి ప్రభుత్వ పరిశీలన కోసం కంప్యూటరీకరణ చేయడం జరిగిందని సూచించారు. ప్రజాపాలనలో రైతులు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువత అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, ఉద్యోగులు, కార్మికులు, చేతివృత్తిదారులతో పాటు అన్నివర్గాలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా, రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వినూత్న పథకాలను ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పట్టణంలోని పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ గౌస్‌ఆలం, డీఎఫ్‌వో గజరావ్‌భూపాల్ పాటిల్‌లు హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఆయా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు అలరించగా.. విన్యాసాలు ఆహుతులను ఎంతగానో అబ్బురపరిచాయి. అలాగే, ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆర్టీసీ, డీఎంహెచ్‌వో, డీఆర్డీవో, పశు సంవర్ధక, పరిశ్రమలు, బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమం, విద్యాశాఖ, మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవన, తదితర శాఖల శకటాలు, స్టాళ్లు గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారిలో 71 మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి వారికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్‌వోల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల శంకర్, ఆర్డీవో స్రవంతి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్


నృత్యాలు చేస్తున్న జ్యోతిబా పూలే పాఠశాల విద్యార్థులు


జాతీయ పతాకంతో తైక్వాండో విద్యార్థుల విన్యాసాలు

ప్రభాతభేరిలో స్వల్ప ఉద్రిక్తత

ఇచ్చోడ, జనవరి26: గణతంత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రభాతభేరిలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో పలు నినాదాలు చేశారు. దీంతో మరో వర్గానికి చెందిన పలువురికి మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. వెనువెంటనే స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో మోహరించారు. అనంతరం జిల్లా పోలీసు ఉన్నతాధికారి గౌస్ ఆలం ఇచ్చోడను సందర్శించి ప్రధాన వీధుల్లో పర్యటించారు. ఘటనకు సంబంధించిన కారణాలను డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐ చంద్రశేఖర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఆగా, డీఎస్పీ, సీఐ ఆధ్వర్యంలో ఇచ్చోడలో పర్యవేక్షణ చేపట్టారు.


ఇచ్చోడలోని ప్రధాన వీధుల్లో పర్యవేక్షిస్తున్న ఎస్పీ, పోలీసులు

రెండు కిలోల నువ్వుల నూనె తాగిన తొడసం వంశ ఆడపడుచు

ఉట్నూర్, జనవరి 26: ఉట్నూర్ ఏజెన్సీలోని ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు నేటికీ నిలువుటద్దాంగా నిలుస్తున్నాయి. గురువారం రాత్రి నుంచి తొడసం వంశీయుల పూజలతో ప్రారంభమైన నార్నూర్ ఖాందేవ్ జాతరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి హాజరై పూజలు నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ జాతరకు చేరుకుని కామ్‌దేవ్‌కు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్యమి మాసం ఆదివాసీలకు ఎంతో పవిత్ర మాసమని అన్నారు. తరతరాల సాంప్రదాయాన్ని నేటి తరానికి అందించాలన్నారు. నార్నూర్ కామ్‌దేవ్ జాతరలో తొడసం వంశీయుల ఆడపడుచు నాగుబాయి చందు రెండు కిలోల నాటు నువ్వుల నూనె తాగడం ఆదివాసుల ఆచారంగా కొనసాగుతూ వస్తోంది. జాతర ప్రారంభమైన రెండో రోజు శుక్రవారం ఆలయం ఆవరణలోని చెట్టు కింద తొడసం వంశీయుల ఆడపడుచులు మహారాష్ట్రలోని జవితా తాలుకా కొద్దెపూర్‌కు చెందిన మెస్రం నాగుబాయి చందునాటు నువ్వుల నూనె తాగింది. నూనె తాగడం ద్వారా తొడసం వంశీయులకు మేలు జరుగుతుందని ఆదివాసుల నమ్మకం. ఈ కార్యక్రమంలో కటోడా తొడసం బాపురావు, మేస్రం దుర్గు, మేస్రం రూపుదేవ్, నార్నూర్ సర్పంచ్ భానోత్ గజానంద్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, కాంతారావు, మెస్రం ఆనంద్‌రావు, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.


నార్నూర్ కామ్‌దేవ్ జాతరలో నాటు నువ్వుల నూనె తాగుతున్న తొడసం వంశీయుల ఆడపడుచు

గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ కృషి

● గణతంత్ర వేడుకల్లో ఇన్‌చార్జి పీవో ఖుష్బుగుప్తా

ఉట్నూర్, జనవరి26: ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల అభివృద్ధి సంక్షేమ కోసం ఐటీడీఏ ద్వారా కృషి చేస్తున్నామని ఇన్‌చార్జీ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అన్నారు. శుక్రవారం గణతంత్ర వేడుకలు పురస్కరించుకుని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ఉమ్మడి జిల్లాలోని గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని 50 మండలాల్లో 499 అడవి హక్కుల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి దశలో 37,324 మందికి వ్యక్తిగత హక్కుల కింద 1,36,117 ఎకరాల హక్కు పత్రాలను అందించామన్నారు. రూ.18.50 లక్షలతో 2022-23లో పీవీటీజీ గ్రామాల రైతులకు ఉచిత వ్యవసాయ విత్తనాలను అందించామన్నారు. అదేవిధంగా పీవీటీజీ గ్రామంలో రూ.96లక్షలతో 24ఆదర్శ పాఠశాలలు మంజూరు చేస్తామన్నారు. సీసీ డీపీ పథకం ద్వారా వివిధ గ్రామాలలో తాగునీటి కోసం రూ.1.23 కోట్లతో బోరు, ఓపెన్ బావులు మంజూరు చేశామన్నారు.ఉమ్మడి జిల్లాలోని పీవీటీజీ గ్రామాలలో వెయ్యి గృహాలు ఒక్కొక్కటి రూ.2.50లక్షలతో నిర్మించడానికి రూ.25కోట్లు మంజూరు చేయనైనవని, ఇప్పటి వరకు రూ.354 లక్షలు ఖర్చు చేసి 65 ఇళ్లు పూర్తి చేశామన్నారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం, జన్మన్) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని పీవీటీజీలను ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడం ఆరోగ్యం విద్య జీవనోపాధికిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి, ఐటీడీఏ ఈఈ రాథోడ్‌భీమ్‌రావు, ఏపీవో జనరల్ భీమ్‌రావు, డీడీ దిలీప్‌కుమార్, పీహెచ్‌ఓ సందీప్‌కుమార్, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ బాలు, పీవీటీజీ ఏపీవో ఆత్రంభాస్కర్, పరిపాలనాధికారి సున్నం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


జెండాకు వందనం చేస్తున్న పీవో, ఎమ్మెల్యే


ఐటీడీఏ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందిస్తున్న ఇన్‌చార్జి పీవో ఖుష్బుగుప్తా, ఎమ్మెల్యే బొజ్జుపటేల్, మహిళా కమిషన్ సభ్యురాలు

ఏజెన్సీలో మువ్వన్నెల రెపరెపలు

ఉట్నూర్: ఉట్నూర్ ఏజెన్సీలోని ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ మండలాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా మండలాల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యా సంస్థల్లో, పలు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయాగ్రామాలతో పాటు మండల కేంద్రాల్లో పాఠశాల విద్యార్థులు ప్రభాత భేరీలు నిర్వహించి జాతీయ నాయకుల పేర్లను ఉచ్చరిస్తూ జయజయ నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉట్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే హాజరు కాగా, ప్రత్యేక అధికారి బోడ తిరుమల, అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం నాయకులు జెండాలు ఆవిష్కరించారు. ఐటీడీఏ ప్రాంగణంలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఇన్‌చార్జీ పీవో ఖుష్బుగుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ నాగేందర్, ఆర్‌డీవో కార్యాలయంలో ఆర్డీవో జీవేందర్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. ఐటీడీఏలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడారు. కాగా, విద్యార్థులు తెలుగులో విద్యార్థులు చేసినన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విశేష సేవలు అందించిన అధికారులకు ఐటీడీఏ ఇన్‌చార్జీ పీవో ఖుష్బుగుప్తా, ఎమ్మెల్యే బొజ్జుపటేల్, మహిళ కమిషన్ సభ్యురాలు కుంర ఈశ్వరీబాయిలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాథోడ్‌భీంరావు, ఏపీవో జనరల్ కినకబీమ్‌రావు, పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్, పరిపాలనాధికారి సున్నం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


ఐటీడీఏ ఆవరణలో నృత్యాలు చేస్తున్న బాలికలు


అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 'గణతంత్ర' వేడుకలు

'ఆంధ్రజ్యోతి'లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనిట్ బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతి రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ వేడుకల్లో ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్, బ్యూరో ఇన్‌చార్జి పి.సంపత్‌రావు, ఏడీవీటీ అసిస్టెంట్ మేనేజర్ రాజేశ్వర్, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ భాస్కర్, సబ్ ఎడిటర్ సుభాష్ చంద్ర, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రతన్, హెచ్‌ఆర్ రవి, సెక్యూరిటీ సిబ్బంది రాంచందర్, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.





మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా దాసండ్ల ప్రభాకర్ నియామకం


నియామక పత్రం అందుకుంటున్న ప్రభాకర్

ఉట్నూర్, జనవరి 26: కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల్ జిల్లా కేంద్రంలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఉట్నూర్ మండలానికి చెందిన దాసండ్ల ప్రభాకర్‌ను మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. డా.పసుల రామ్మూర్తి, దాసండ్ల ప్రభాకర్ జాతీయ మాల మహానాడ్ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్‌ను నియమించి నియామకపత్రాన్ని అందించారు. మాలల హక్కుల కోసం మాలవర్గం కలిసి కట్టుగా ఉద్యమం చేయాలని, వర్గీకరణకు అడ్డుకోవాలని జాతీయ అధ్యక్షుడు డా.పసుల రామ్మూర్తి పిలుపు మేరకు ఉద్యమాలు చేయడానికి ప్రతీ ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆయన ఇందులో రాష్ట్ర అధ్యక్షుడు జుపాక స్లావులి, రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, పద్మకళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా న్యాయాధికారి ● పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పతాకావిష్కరణ


జిల్లా కోర్టు ఆవరణలో జెండాను ఎగుర వేస్తున్న జిల్లా న్యాయాధికారి


జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ, పోలీసులు

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 26: జిల్లా కోర్టు ప్రాంగణంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయాధికారి వీఆర్ఆర్ వరప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూజలు చేసి జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాంప్రసాద్, క్షమాదేశ్‌పాండే, ప్రమీల జైన్, మంజుల సూర్యవార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

● ఎస్పీ క్యాంపు కార్యాలయంలో..

జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయజెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం అమలు సందర్భంగా నిర్వహించుకునే ఈ గణతంత్ర దినోత్సవాన్ని ప్రతీఒక్కరు సంతోష వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్ జి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ టి.మురళి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ దుర్గం శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్, పాస్‌పోర్టు, క్యాంపు ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● జడ్పీ కార్యాలయంలో..

ఆదిలాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఇందులో జడ్పీసీఈవో గణపతి పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం పతాకావిష్కరణ చేశారు.

● మున్సిపల్ కార్యాలయంలో..

మరో పక్క మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శైలజ, చైర్మన్ జోగుప్రేమేందర్‌తో కలిసి అంబేద్కర్, మహాత్మాగాంధీ, భారతమాత చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇందులో కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● డీసీసీబీ బ్యాంకులో..

డీసీసీబీ బ్యాంకులో జరిగిన గణతంత్ర వేడుకల్లో బ్యాంక్ సీఈవో శ్రీదర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిచంగా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పాల్గొన్నారు. డీసీసీబీ డైరెక్టర్లు పరమేశ్వర్, గోవర్ధన్‌యాదవ్, దుర్గం రాజేశ్వర్, బ్యాంకు అధికారులు అనుపమ, నాగంజలి, ప్రవీణ్‌లున్నారు.

జాతీయ సమైక్యతకు కృషి చేయాలి

● కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్

నేరడిగొండ, జనవరి 26: మండలంలోని తేజాపూర్ జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో జరుఇగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక విషయాలు తెలుసుకుని విద్యార్థులు భారతజాతి సమైక్యత కోసం సోదరభావం, సౌభ్రాతృత్వం పెంచుకుని జాతి జనులందరిని సమానంగా చూడాలని, అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క కేటాయించిన ఎస్‌డీఎఫ్ నిధులతో ఐదు లక్షల రూపాయలు తేజాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్,పాఠశాల హెచ్ఎం, తేజాపూర్ గ్రామ సర్పంచ్ ప్రఫుల్‌రెడ్డి, బోథ్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దంపోతారెడ్డి, సీనియర్ నాయకులు మౌలానావిలాస్, పోతన్న, విద్యా కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, పలువురు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఆడే గజేందర్

తలమడుగులో మువ్వన్నెల రెపరెపలు

● గ్రామాల్లో ఘనంగా 'గణతంత్ర'వేడుకలు

తలమడుగు, జనవరి 26: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాడ వాడల మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయంలోనూ.. వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మేధావులు కష్టపడి రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ విద్య వైద్యం అందిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో రమాకాంత్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటరమణ, మహారాష్ట్ర మేనేజర్ కృష్ణ, ఎస్సై ధనశ్రీ, బీసీ హాస్టల్ వార్డెన్ నర్సింహులు, వైద్యాధికారి డా.హరీష్, పీఎస్‌పీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి, సీఈవో మూతి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు జెండా ఎగుర వేసి వేడుకలను నిర్వహించారు. తన పాఠశాలలో విద్యార్థులు ఆలపించిన సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో ఎంపీపీ కళ్యాణలక్ష్మి రాజేశ్వర్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● ఉత్తమ తహసీల్దార్‌గా సంధ్యారాణి

తలమడుగు: మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెలమ స్వామిరెడ్డి, వెంకటమ్మల కుమార్తె మంచిర్యాల జిల్ల దండెపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ.. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ తహసీల్దార్‌గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం పట్ల తహ సీల్దార్ తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆర్షం వ్యక్తం చేశారు. కజ్జర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని భర్త రవీందర్‌రెడ్డి సహకారంతో అంచలంచెలుగా ఎదుగుతు ఉత్తమ తహసీల్దార్ అవార్డు తీసుకోవడం ఎంతో అభినందనీయమని, మాజీ సర్పంచ్ వెలమ నారాయణరెడ్డి అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.


తలమడుగులో జెండాను ఎగుర వేసిన తహసీల్దార్ రాజమోహన్

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,9.45
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.55,10.50 తమిళ్: 11.00,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,1.05,7.35,10.30 4.25 తమిళ్: 4.25pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,1.00,7.30, 10.40 తమిళ్: 4.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,7.30, 10.40 తమిళ్: 4.20pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.40,7.10,10.20
PVR గలేరియా - పంజాగుట్ట 10.50,1.05,7.50,11.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.40,8.00,11.10
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.10,4.15,10.50
INOX జీవీకే - మదీనగూడ 11.45,7.20,10.30
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.15,1.45,7.20,10.30
INOX ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,7.30,10.40
Cinepolis మంజీరమాల్ - కూకట్‌పల్లి 1.10,11.05 తమిళ్: 7.45pm
Cinepolis పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.10,4.00,11.00 తమిళ్: 10.50pm
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,4.10,10.55 తమిళ్: 10.30pm
Cinepolis సుధా - శాలిబండ 1.40,8.10 తమిళ్: 11.15pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.25, 7.40 తమిళ్: 10.55pm
ఏషియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.40,7.40,10.45
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
శాంతి శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,3.50,10.30
సినిమాస్ - బాలానగర్ 10.00,3.50,10.30
సినిమాస్ - చందానగర్ 10.00,3.50,10.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,10.50
జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.00,7.30,10.35
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,4.30,10.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,5.00,8.00,10.55
టివోలి - సికింద్రాబాద్ 10.45,4.40,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.50,7.50
GLOBAL CINEMAS LLP

MUSICAL ROMANTIC THRILLER నేడే చూడండి




PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00AM | INOX జీవీకే - మదీనగూడ 1.40PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.20AM | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.50PM
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్
NTR CINEMAS - 9030161717

SANKRANTI KING విజయవంతమైన 2వ వారం
నా సామిరంగ



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45 | మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15

BLOCKBUSTER విజయవంతమైన 3వ వారం
నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

SUSPENSE THRILLER నేడే చూడండి



PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.55AM
INOX జీవీకే - మదీనగూడ 10.40AM
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25PM
జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 11.45AM
శ్రీనివాస 70 - నరసాపూర్ 11.00,2.00,6.00,9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం
జై శ్రీ రామ్
హను-మాన్



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ | సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
తగ్గించిన టికెట్టు ధరలకే: అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ | విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్	శ్రీరమణ కాంప్లెక్స్- అంబర్‌పేట్	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్	సూపర్ 70 - బాలాపూర్
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	పుష్ప 70 ఎంఎం - కాటేదాన్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	SVC సంగీత 70 - ఆర్.సి.పురం	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	VLS శ్రీదేవి 70 - చిలకలగూడ	శ్రీకృష్ణ 70 - హోలియాబాద్
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	తాళ్ళూరి 70 - ఇసిఐఎల్	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సాయిరాం 70 - పోచంపల్లి
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	BR హైటెక్ - మాదాపూర్	శ్రీరాములు 70 - మూసాపేట్	మహేశ్వరి 70 - మహేశ్వరం
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	సాయిరంగ 70 - మియాపూర్	వెంకటసాయి 70 - కీసర
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్	వైజయంతి 70 - నాచారం	శెట్టీ సినిమాస్ 70 - నారపల్లి
				ముకుంద్ 70 - మేడ్చల్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | PVR ఎస్2 సోమ - మల్లాపూర్ | ఏసియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి



ఇంద్రవెల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇంద్రవెల్లి , జనవరి 26: మండల కేంద్రంతో పాటు మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలతా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దుబ్బాక సునీల్, మేజర్ జీపీలో ఈవో సంజీవరావు, అంబేద్కర్ విగ్రహం వద్ద మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ కోరెంగ గాంధారి సుంకట్‌రావు, పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీకాంత్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో సంతోష్‌కుమార్, ఐకేపీలో ఏపీఎం రాథోడ్ రామారావు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి రాజేశ్వర్, ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపాల్ కాంబ్లే అనిల్‌లు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ డోంగ్రే మారుతి పటేల్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అంజద్, నాయకులు ఎం.డి.మసూద్, సోమోరే నాగోరావు, కనక తుకారం, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, సంఘ భవనాలు, పలు సంఘాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ప్రీతంరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలల్లో పలు కార్యక్రమాలు నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

తాంసి: గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం తాంసి మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. జై జవాన్. జై కిసాన్ బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు మేళ వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీల కార్యాలయాల వద్ద యువజన సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేసి వందనం సమర్పించారు.

భీంపూర్: మండల కేంద్రం పోలీస్ సేష్టన్‌లో ఎస్ఐ లాల్ సింగ్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డీఆర్ నిఖిల్ రాజ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీవో ప్రసాద్, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాజ్జిరి రాకేష్, బీఆర్ఎస్ కార్యాలయంలో కన్వీనర్ మేకల నాగయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస్, ఇంచార్జి తహసీల్దార్ కోవ హరిదాసు, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శిల్పా, అలాగే 26 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డాన్స్ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రైవేటు పాఠశాల పిల్లలకంటే తమ పిల్లలు తక్కువ కాదని భీంపూర్ సర్పంచ్ మడవి లింబాజి పాఠశాల విద్యార్థులకు అందజేసిన యూనిఫాంలో విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.



భీంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న దృశ్యం

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి

- ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు
- ఆయా రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 26: స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్న వెనుకబడిన ఆదివాసీలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీ సోయం బాపురావు అన్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయల శంకర్ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీ సోయంబాపురావ్ మాట్లాడుతూ దేశంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఆదివాసీల కోసం జన్‌మన్ పథకం ద్వారా అనేక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ సద్వినియోగం చేసుకునేలా వికాసిత్ భారత్ యాత్రను చేపట్టామన్నారు. పథకాలను తెలుసుకుంటు ప్రజలు లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లాలామున్న, ముకుంద్, జ్యోతిరెడ్డి, వేదవ్యాస్, అభినవ్‌సర్దార్, ధోనిజ్యోతి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి లేని పెద్ద రాజ్యాంగం భారత దేశానికి ఉందని, పౌరులు వారి బాధ్యతలను గుర్తు చేసుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్‌చౌక్‌లో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి భారత్ మాతకీ జై అంటు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ అనేక మంది ప్రాణాల త్యాగాల వల్ల సిద్ధించిన స్వాతంత్ర్యం దేశంలో ప్రతీఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, వారి త్యాగాలను ప్రతీఒక్కరు గుర్తించాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే నేడు ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గాంధీచౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలామున్న, రాజేశ్, జోగు రవి, వేదవ్యాస్, నిషేదిత వఘే, ధోనిజ్యోతి, ముకుంద్, ఆకుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, శాంతినగర్‌లోని నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న పాల్గొన్నారు. అంబేద్కర్, గాంధీ, భారతమాత చిత్రపటాలకు పూజలు చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఐక్యంగా ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లేలా పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, పట్టణంలోని కైలాస్ నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పార్టీజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేష్, అజయ్, స్వరూప, మమత, యూనిస్‌అక్బాని, రోకండ్ల రమేష్, సాజిదొద్దిన్, కస్తాల ప్రేమల, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ప్రజాసేవ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడకలను నిర్వహించారు. డీసీసీబీ ఛైర్మన్ అడ్డిభోజారెడ్డి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆనాడు మహనీయులు పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారన్నారు. తెలంగాణ ఇచ్చి ఇక్కడ ప్రాంత ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భూపెల్లి శ్రీదర్, జడ్పీటీసీ అరుందతివెంకట్‌రెడ్డి, భరత్‌వాఘ్మారే, మంచికట్ల ఆశమ్మ, దిగంబర్‌రావుపాటిల్, శాంతన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం జాతీయజ ఎండాను ఎగుర వేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మరోపక్క సీపీఐ పార్టీ కార్యాలయంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మహాత్మగాంధీ, అంబేద్కర్, భగత్‌సింగ్ చిత్రపటాలకు పూజలు చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు న్నారు. జిల్లా సమితి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను పాతబస్టాండ్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఇందులో నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మరోపక్క ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన వేడుకల్లో కన్వీనర్ సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీ సోయం, ఎమ్మెల్యే పాయల

గుడిహత్నూర్: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ఉదయం ప్రభాత భేరి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్, పశు వైద్యశాలలో డా. రాథోడ్ జీవన్, పీహెచ్‌సీలో డాక్టర్ శ్యామ్ సుందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రేవతి, గుడిహత్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దేవదాస్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ కె.శివాజీ, పీఏసీఎస్‌లో ఛైర్మన్ ముండే సంజీవ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాల్యాల కరుణాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, సర్పంచ్ జాదవ్ సునీత, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహం ముందు సర్పంచ్ సురేందర్ యాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ యాదవ్ జాతీయజెండా ఎగురవేయగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్‌చంద్ర, పోలీస్‌స్టేషన్‌లో సీఐ భీమేష్, ఎస్ఐ బిరాము జెండాలను ఎగురవేశారు. గ్రామ పంచాయితీలో కార్యదర్శి అంజయ్య, మార్కెట్ కమిటీలో కార్యదర్శి దేవన్న, ఛైర్మన్ రుక్మాన్‌సింగ్, సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రిజిస్టర్, ఆసుపత్రిలో డాక్టర్ రవీంద్ర ప్రసాద్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ, ఆర్అండ్‌బీ కార్యాలయంలో డి.సునీల్, పీఆర్ కార్యాలయం వద్ద డీఈ సిద్ధికి, ఐసీడీఎస్‌లో సీడీపీవో సౌందర్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుశీల్‌రెడ్డిలు జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, రాజకీయ పార్టీల కార్యాలయం ముందు నాయకులు జెండాలు ఎగురవేయగా సరస్వతి శిశుమందిర్‌లో ప్రధానోపాధ్యాయులు రాజేంద్రగౌడ్ పాల్గొనగా ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజుయాదవ్, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సోనాల మండలకేంద్రంలో సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, డాక్టర్ నవీన్‌రెడ్డి, గ్రామీణ బ్యాంకులో మేనేజర్లు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు.



గుడిహత్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి



బోథ్‌లో వివిధ రకాల విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

బల్దియా మేనేజర్ మృతి

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 26: ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న దివాకర్ మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగిగా దివాకర్ కలెక్టర్ రాహుల్‌రాజ్ నుంచి ప్రశంసపత్రం అందుకున్నారు. అనంతరం పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కోర్టు భవనం నిర్మాణం పరిశీలన

బోథ్, జనవరి 26:మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనం కూల్చివేత పనులను జిల్లా జడ్జి వరప్రసాద్ స్థానిక జడ్జి బి.హస్సేన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీస్ మెటల్ పనులు పూర్తి కాగానే నిర్మాణం సత్వరమే పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అధ్యక్షుడు వామన్‌రావు, దేశ్‌పాండే, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



కోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న న్యాయాధికారి

ఊరువాడ రెపరెపలాడిన జాతీయ పతాకం



భైంసాలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామరావ్ పాటిల్



ఖానాపూర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్



దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో..

భైంసా, జనవరి 26 : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాతో పాటు డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే రామరావ్ పాటిల్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రజాక్, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల, ఆయా సంస్థల ఇన్‌చార్జీలు, బాధ్యులు జాతీయజెండాను ఎగురవేశారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేకు ఆకర్షణగా నిలిచారు. ప్రభాత్‌భేరీలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషా ధారణలతో సందడి చేశారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు వన్నె తెచ్చాయి.

ఖానాపూర్ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడు కలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగం గా ఊరువాడ మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. పట్టణంలోని పలు పుర వీధుల్లో ఆయా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించు కొని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ మోహన్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ వంశీమాధవ్, స్థానిక ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు సట్ల శంకర్, పడాల లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలెమల్లేశం, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సరిత, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రాజగంగన్న, బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ కార్యదర్శి సయ్యద్ ఆజాం అలీతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆయా అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

దిలావర్‌పూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌వో సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్, స్త్రీశక్తి భవన్‌లో ఐకేపీ ఏపీఎం సులోచన రెడ్డి, పీఏసీఎస్‌లో ఛైర్మన్ పీవీ రమణారెడ్డి, ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

లక్ష్మణచాంద : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్, పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం వాణిశ్రీ జెండా ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, డీటీ గంగాధర్, ఆర్ఐ దేవిక, ఏవో ప్రవీణ్, స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి, నాయకులు అడ్వాల రమేష్, ఈటెల శ్రీను, నగేష్, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి) : నర్సాపూర్ జి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు, అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల విద్యార్థులు వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ జై జవాన్ జైకిసాన్ నినాదాలతో వీధులన్నీ మార్మోగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోమ శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామ పంచాయితీలలో సర్పంచ్‌లు, ఐకేపీ కార్యాలయంలో మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్ వాడీ సెంటర్‌లో అంగన్ వాడీ టీచర్లు, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సరోజ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డిలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సంఘ భవనాలలో సంఘాల అధ్యక్షులు జాతీయజెండాను ఎగురవేశారు.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముథోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ అతికొద్దిన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆయేషా అఫ్రోజ్ ఖాన్, మండల విద్యావనరుల కార్యాలయంలో విద్యాధికారి మైసాజి, పోలీసుస్టేషన్‌లో సీఐ వినోద్‌రెడ్డి, ఏరువాక వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రధానశాస్త్రవేత్త నర్సయ్య, ఏడీఏ కార్యాలయంలో ఏవో భాస్కర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీవో గురుచరణ్, ముథోల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ రాజేందర్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో శ్రీమతి, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్ మూడు రంగుల జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డా. విజయ్‌ఆనంద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కైసర్ పాషా, పీఏసీఎస్ కార్యాలయంలో ఛైర్మన్ వెంకటేష్ గౌడ్, ఆయా ప్రభుత్వ కార్యా లయాల్లో అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. రబీంద్ర, అక్ష, శ్రీవిద్య, భాష్యం, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాడవాడలో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

తానూర్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లింగమూర్తి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, విద్యావనరుల కేంద్రంలో ఎంపీవో మోహన్‌సింగ్, పశువైద్యశాలలో డాక్టర్ గోపాల్‌మహాజన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గోపాల్ మహాజన్, ఎంఈవో కార్యాలయంలో ఎంపీవో మోహన్‌సింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లోకం సందీప్, టీజీబీ బ్యాంక్‌లో మేనేజర్ సుధీర్, ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ రామ్‌దాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెండాకు గౌరవ వందనం చేసి జాతీయగీతాన్ని ఆలపించారు.

కుభీర్ : మండల కేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మువవ్వన్నెల జెండాను ఆవిష్కరించిన అనంతరం పలవురు గౌరవ వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోము, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లింబాద్రి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై షరిఫోద్దిన్, కుభీర్ మేజర్ గ్రామపంచాయతీలో పంచాయతీకార్యదర్శి, గాంధీచౌక్ వద్ద సర్పంచ్ మీరావిజయ్, పీఏసీఎస్‌లో ఛైర్మన్ గంగాచరన్, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.



నర్సాపూర్(జి)తహసీల్దార్ కార్యాలయంలో..



ముథోల్‌లో తహసీల్దార్ కార్యాలయంలో..



కుభీర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మీరావిజయ్



స్వాగతం పలుకుతున్న బీజేపీ,ఏబీవీపీ ప్రతినిధులు

అయోధ్య వెళుతున్న సైకిల్ యాత్రికులకు అపూర్వ స్వాగతం

భైంసా, జనవరి 26 : అయోధ్య నగరిలోని శ్రీరాముని దర్శనానికి సైకిల్ యాత్ర చేపట్టిన ఇద్దరు యువకులకు భైంసా పట్టణవాసులు శుక్రవారం అపూర్వ స్వాగతం పలికారు. ఇన్‌స్టా గ్రామ్ మిత్రులైన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన సిద్ధూ, కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామానికి చెందిన రాజులు అయోధ్యకు సైకిల్ యాత్ర చేపట్టారు. శుక్రవారం అంతర్ని నుంచి ప్రారంభమైన వీరి సైకిల్ యాత్ర మధ్యాహ్నం భైంసాకు చేరుకుంది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మహిషా నగర ఉపాధ్యక్షులు పెరుగు నవీన్ నేతృత్వంలోని ఐక్యత సేవా సభ్యులు స్థానిక గణేష్‌నగర్ వద్ద శ్రీరామ నామస్మరణ చేస్తూ ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తాళోడ్ శ్రీనివాస్, ఏబీవీపీ ప్రతినిధి బుదారి గంగా ప్రసాద్ నేతృత్వంలో రామ్‌నగర్ హన్మాన్ మందిరం వద్ద స్వాగతం పలికారు. సైకిల్ యాత్రదారులతో హన్మాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేసారు. ఆలయ పండితులు యువకుల సైకిల్ యాత్ర విజయవంతమవ్వాలని ఆశీర్వచనాలు అందచేశారు.

జ్యోతి బాపూలే విగ్రహ సుందరీకరణ పనులు చేపట్టండి



వెంకటాపూర్ సర్పంచ్ రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ముథోల్, జనవరి 26 : మండల కేంద్రమైన ముథోల్‌లోని మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహ సుందరీకరణ పనులు చేపట్టాలని శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్‌కు వినతి పత్రం అందించారు. గత 40 సంవత్సరాల క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన జ్యోతి బాపూలే విగ్రహం చుట్టూ ఉన్న స్థలాన్ని ఆక్రమించి అవమానించే విధంగా చేశారని వాపోయారు. విగ్రహం చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి సుందీకరణ పనులు చేపట్టాలన్నారు. నాగరికతకు దూరంగా ఉన్న భారత జాతిని జాగృతం చేసి ప్రపంచాన్ని పరిచయం చేసిన మహనీయుడి విగ్రహం చుట్టూ అపరిశుభ్రంగా ఉండం తమను కలచి వేసిందన్నారు. విగ్రహ పవిత్రతను కాపాడడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన



కుంటాల, జనవరి, 26 : మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సరస్వతీ మాత విగ్రహాన్ని సర్పంచ్ బోజబాయి బహూకరించారు. జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు ఉండడం పాఠశాలకు గర్వకారణమన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బాబారావు, ఉపసర్పంచ్ కిష్టయ్య మాజీ ఎంపీటీసీ చంద్రకాంత్, పంచాయతీ సెక్రటరీ సారికా, వీడీసీ అధ్యక్షులు గంగారెడ్డి, యోగేష్, హెచ్ఎం ఎల్లన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



జిల్లా కలెక్టరేట్‌లో జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజా ప్రతినిధుల సహకారంతో

జిల్లా అభివృద్ధికి కృషి

» రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలను అర్హులకు అందిస్తాం » ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సదుపాయం » రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచిత వైద్యం » గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నిర్మల్ అర్బన్, జనవరి 26 : దేశంలోని ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వంటి ఆదర్శమూర్తుల సారథ్యంలో ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థను పునాదిగా రూపొందించి రాజ్యాంగం ద్వారా జనవరి 26, 1950లో మన దేశ గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహనీయుల ఆశయాలు, త్యాగాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా రాష్ట్రప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో మరింత అభివృద్ధికి మనందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, యువ వికాసం, చేయూత, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల మొదలగు పథకాలను అమలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద అర్హులైన పేదలకు రూ. 10 లక్షల వరకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్సలను అంద జేస్తున్నామన్నారు. మిగతా పథ కాల ను నిజమైన అర్హులందరికీ అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించిం దన్నారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించార న్నారు. జిల్లావ్యాప్తంగా 2,46,402 దరఖాస్తులు వచ్చాయని, ఈ నెల 17లోపే అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. ఇదిలా ఉంటే జిల్లావ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ... ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

కాగా గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జాతీయ గీతాలు, జానపద పాటలపై విద్యార్థులు చేసిన నృత్యాలు అబ్బురపరిచాయి. నిర్మల్‌లోని విజయ హైస్కూల్, సోఫీ నగర్ బాలికల గురుకుల పాఠశాల, లెఫ్ట్ పోచంపాడ్ బాలికల గురుకుల పాఠశాల, మంజులాపూర్ హైస్కూల్, కేజీబీవీ పాఠశాల, వాసవీ స్కూల్‌లకు చెందిన విద్యార్థులు ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు.

ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

నిర్మల్ కల్చరల్, జనవరి 26 : జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ జానకి షర్మిల, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి, అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంతో స్ఫూర్తిపొంది దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

గాంధీపార్కులో గణతంత్ర వేడుకలు

గాంధీపార్కులో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. మహేశ్వర్‌రెడ్డి మాటాడుతూ... ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాంగానికి తగిన గౌరవం ఇవ్వాలన్నారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకున్నారు. ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.

భావితరాల్లో స్వాతంత్ర్య యోధుల స్ఫూర్తి నింపాలి

● ఎస్పీ జానకి షర్మిల

భావితరాల్లో స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తి నింపాలని ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం, క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎస్పీ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేశారన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులే కారణమన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏఆర్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ గంగారెడ్డి పాల్గొన్నారు.


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


విద్యార్థుల సాహస విన్యాసాలు


డీఈవోకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్


కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే


విద్యార్థుల నృత్య ప్రదర్శన

నిర్మల్ కళాకారుడికి ఉత్తమ పర్యావరణ అవార్డు


అవార్డు అందుకుంటున్న పోలీసు భీమేష్

నిర్మల్ కల్చరల్, జనవరి 26 : నిర్మల్ కళాకారుడు పోలీసు భీమేష్ ఉత్తమ పర్యావరణ అవార్డును విజయవాడలో మాజీ సీబీఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. జనసేవ సొసైటీ జాతీయ యూత్ పార్లమెంట్ ఈ అవార్డు ఏర్పాటు చేసింది. సొసైటీ అధ్యక్షుడు ఎన్. ఆదిశేషు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

స్వప్న ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ జిల్లా ఉత్తమ అవార్డు


అవార్డు అందుకుంటున్న 'స్వప్న'

నిర్మల్ అర్బన్, జనవరి 26 : జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లైన్‌లో గల స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మరో ఘనతను సాధించింది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఆరోగ్యశ్రీ ఆసుపత్రి అవార్డు దక్కింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నిరంతరం వైద్య సేవలతో నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న తమ ఆసుపత్రికి ఈ అవార్డు దక్కడంపై వైద్యులు నాళం స్వప్న, నాళం శశి కాంత్, ఇతర వైద్య నిపుణులు, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందరి సహకారంతో ఈ అవార్డు దక్కిందని వారు పేర్కొన్నారు.

అయోధ్యకు సైకిల్ యాత్ర


అయోధ్యకు సైకిల్‌తో బయలు దేరిన యువకులు

నర్సాపూర్(జి), జనవరి 26 సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం జహీరాబాద్ గ్రామానికి చెందిన సిద్దేశ్, జిల్లాలోని కుభీర్ మండలం అంతర్ని గ్రామానికి చెందిన రాజు ఇద్దరు యువకులు కలిసి అయోధ్యకు సైకిల్ యాత్రగా బయలుదేరారు. శుక్రవారం యువకులకు గ్రామస్థులు రామాలయంలో భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య వెళ్లేదారిలో ఉన్న ప్రతీ రామాలయానికి వెళ్తునట్లు తెలిపారు.


పతాకావిష్కరణలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


జడ్పీ కార్యాలయంలో..

రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం

జడ్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ..

నిర్మల్ కల్చరల్, జనవరి 26 : నిర్మల్ జడ్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జడ్పీ సీఈవో సుధీర్ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరిరావు నివాసంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పించారు. ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ కొట్టే శేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎంబడి రాజేశ్వర్, రమేష్, అతిక్, గంగన్న, కలీం, రవి, అరవింద్, ఆకుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

జిల్లా బీజేపీ కార్యాలయంలో, గాజులపేట్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. మినీ ట్యాంక్ బండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కావేరి గ్రంథాలయంలో..

డాక్టర్ కావేరి గ్రంథాలయంలో గణతంత్ర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. డాక్టర్ నాగ రంజని పతాకావిష్కరణ గావించారు. దీపక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ క్లబ్‌లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎర్రవోతు రాజేందర్ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రసూతి ఆసుపత్రిలో పండ్లు, పాలు పంపిణీ చేశారు.

సీపీఐ కార్యాలయంలో...

సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి విలాస్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించారు. ఆదేశానికి సార్వభౌమత్వం, సెక్యూలర్, డె మోక్రాటిక్ రిపబ్లిక్ భారత దేశానికే రాజ్యాంగం అందించిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పద్మ, అనంత రావు, భూక్యా రమేష్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

నిర్మల్ కల్చరల్, జనవరి 26 : బహుజన సమాజ్‌పార్టీ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో మినీ ట్యాంక్‌బండ్ వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు మార రాజన్న మాట్లాడుతూ... రాజ్యాంగ రచన చేసి అంబేద్కర్ దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. అర్చన, సయ్యద్ హైదర్, రాజన్న, గంగామణి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లోని విజయ హైస్కూల్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించి పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చైర్మన్ ఎస్.ఇంద్రకరణ్‌రెడ్డి, అయ్యన్నగారి భూమయ్య, నాగభూషణం పాల్గొన్నారు.


ఎంఐఎం కార్యాలయంలో..



ఒక ప్రయివేటు పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నిర్మల్ కల్చరల్, జనవరి 26 : గాజులపేట్ 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్నామని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు. గాజులపేట్, కొమ్ము నారాయణ రైస్‌మిల్ ప్రాంతాల్లో ఈ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య


గోవింద్ మృతదేహం

పెంబి, జనవరి 26 : మండలంలోని తాటిగూడ గ్రామానికి చెందిన గుగ్లావత్ గోవింద్(42) అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెంబి మండలంలోని తాటిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. పెంబి ఎస్సై రజినీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తాటిగూడ గ్రామానికి చెందిన గుగ్లావత్ గోవింద్ తన ఎనిమిది ఎకరాల భూమిలో 3 ఎకరాలు నీలగిరి, 5 ఎకరాలు పత్తి పంట వేశాడు. వర్షాలు అధికంగా కురవడంతో పత్తి పంట నీటిలో మునిగిపోయి పంట సరిగ్గా పండలేదని, నీలగిరి చెట్లు కూడా చనిపోవడంతో చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక ఈ నెల 24న ఉదయం పురుగుల మందు సేవించాడు. వెంటనే ఆయన భార్య ఆయనకు నిర్మల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కేంద్రంలో
సంయుక్త కిసాన్‌మోర్చా ట్రాక్టర్ ర్యాలీ

నిర్మల్ కల్చరల్, జనవరి 26 : శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేటర్లకు దేశసంపద దోచిపెడుతోందని ఆరోపించారు. స్వామినాథన్ రిపోర్ట్ అమలు చేయకుండా ప్రధాని రైతులను మోసం చేస్తుందన్నారు. నందిరామయ్య, నూతన్‌కుమార్, జే. రాజు, కే.రాజన్న, డి.తిరుపతి, రామలక్ష్మణ్, బక్కన్న, తదితరులు పాల్గొన్నారు.